# నమస్తే తెలంగాణ

## మహబూబ్‌నగర్

### నారాయణపేట

5 | మహబూబ్‌నగర్, శనివారం 28 సెప్టెంబర్ 2024 | MAHABUBNAGAR NARAYANPET




నారాయణపేట జిల్లా మరికల్-అప్పంపల్లి గ్రామాల మధ్యలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోయింది. దీంతో జిల్లా కేంద్రంలో తాగునీటి కొరత ఏర్పడింది. ఈ క్రమంలో మున్సిపల్ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే, మహిళలు ట్యాంకర్ల వద్దకు చేరుకొని బిందెలతో నీటిని పట్టుకుంటున్నారు.

*- నారాయణపేట, సెప్టెంబర్ 27*

- స్ప్రింక్లర్ల కోసం రెండేండ్లుగా..
- దరఖాస్తులు చేసుకున్న 6,500 మంది రైతులు
- డీడీలు కట్టింది.. 400 మంది..
- మంజూరైనవి 162 యూనిట్లు
- నాలుగు నెలలుగా నాన్చుడు ధోరణి
- త్వరగా అందించాలంటున్న రైతులు



వనపర్తి జిల్లాలో స్ప్రింక్లర్ల సాయంతో వేరుశనగ సాగు చేసిన రైతులు (ఫైల్)

# ఎదురుచూపులు!

### ఎప్పుడిస్తారు..?



నాకున్న మూడెకరాల మెట్ట పొలంలో మామిడితోటనుపెం చుతున్నాను. స్ప్రింక్లర్లతో నీరు ఆదా అవుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ స్ప్రింక్లర్లకు రూ.7వేలు డీడీ రూపంలో చెల్లించాను. రెండేండ్లు అవుతున్నా ఇప్పటి వరకు స్ప్రింక్లర్లు రాలేదు. హార్టికల్చర్‌అ ధికారులను అడిగితేఅ ప్పుడూ ఇప్పుడూ అంటూ కాలం గడుపుతున్నారు. స్ప్రింక్లర్లులే కపోవడంతో సాగునీటి కాల్వనుంచి మొక్కలు, చెట్లకు నీరు పారడం లేదు. అందుకే ప్రభుత్వం స్ప్రింకర్లు ఎప్పుడు ఇస్తుందా అని ఎదురు చూస్తున్నాం.

*- యాదగిరి, రైతు, కేతేపల్లి, పాన్‌గల్ మండలం*

### ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..



తొమ్మిది నెలల కిందట సబ్సిడీ స్ప్రింక్లర్ల కోసం మీసేవలో దరఖాస్తు చేసుకున్నా. రూ.7 వేలు డీడీ చెల్లించి సంబంధిత పత్రాలను హార్టికల్చర్‌అ ధికారులకు ఇచ్చాను. ఇప్పటివరకుఅ తీగతిలేదు. వారిని అడిగితే వస్తాయనితప్పా మరోమాట చెప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపైచిత్త శుద్ధిలేదు. డీడీలు కట్టించుకొనిసబ్సిడీపరి కరాలుఇ వ్వకపోవడం దారుణం. సబ్సిడీ ఎత్తేసేందుకుసరా ్కరు కుట్రలు చేస్తున్నది.

*- రవినాయక్, రైతు, తెల్లరాళ్లపల్లి తండా, పాన్‌గల్ మండలం*

### మరిన్ని యూనిట్లకు ప్రయత్నిస్తాం..

ప్రస్తుతసీ జన్‌లో స్ప్రింకర్లఅ వసరం రైతులకు అధికంగానే ఉన్నది. ఎక్కువగా వేరుశనగ, పెసర, మినుముల పంటలకువీటినిఉ పయోగిస్తారు. ప్రస్తుతం జిల్లాకు 162 యూనిట్లు మాత్రమే మంజూరయ్యాయి. గతంలో మిగిలినరై తులనుప రిగణలోకితీ సుకుంటాం. సీనియార్టీ మేరకు ఉన్న యూనిట్లనుఅ ందించేందుకు చర్యలు తీసుకుంటాం. తక్కువ యూనిట్లు రావడం.. ఎక్కువ డిమాండ్ ఉండడం వల్లే కొంతజాప్యం జరిగింది. మరిన్ని యూనిట్లు తెప్పించేందుకుప్రతి పాదనలుపం పాం.రై తులకు సరిపడా యూనిట్లు తెప్పించే ప్రయత్నాలు చేస్తున్నాం.

*- నాగిరెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి, వనపర్తి*

వనపర్తి, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి. చెరువులు నిండడంతో కాల్వలు పారుతున్నాయి. బోరుబావులు సైతం నిండుకుండలను తలపిస్తున్నాయి. వరి శిస్తును ముగించిన అన్నదాత ఇక యాసంగిలో ఆరుతడులతో వేసే పంటలవైపు అడుగులు వేస్తున్నాడు. వీటిలో ప్రధానంగా వేరుశనగ, పెసర, మినుములు, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేసేందుకు సమాయాత్తమవుతున్నాడు. ఇందుకోసం రైతులకు స్ప్రింక్లర్ పైపులు, నల్లాల అవసరమే ఎక్కువగా ఉంటుంది. ఏటా స్ప్రింక్లర్ పైపులు, నల్లాల కోసం రైతులు దరఖాస్తులు చేసుకొని, డీడీలు సైతం తీసి ఉద్యానశాఖ కార్యాలయంలో అందించడం ఆనవాయితీ. అయితే, స్ప్రింక్లర్ల కోసం డీడీలు తీసిన రైతన్నలకు ఏడాదికిపైగా ఎదురు చూపులు తప్పడం లేదు. జిల్లాలో స్ప్రింక్లర్ పైపుల డిమాండ్ తీవ్రంగా ఉన్నది. ఈ మేరకు ఉద్యానశాఖ ద్వారా అవసరం ఉన్న రైతులంతా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటి వరకు 6,500 మంది రైతులు దరఖాస్తులు చేసుకోగా వీరిలో మరో 400 మంది రైతులు డీడీలు కూడా తీసి ఉద్యానశాఖ కార్యాలయంలో అందించారు. ఒక్కొక్క రైతుకు ఒక యూనిట్ చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. ఒక్కొక్క యూనిట్‌లో 25 పైపులు, ఐదు నల్లాలను సబ్సిడీపై ఇస్తున్నారు. వీటి ధర రూ.23,385 కాగా, రైతులకు రూ.7,483కే సబ్సిడీతో సరఫరా చేస్తున్నారు. ఈ పథకం గత ప్రభుత్వం హయాంలోనూ అమలు చేశారు. ఈ క్రమంలో గత ఏడాది 2023-24 కు సంబంధించి 3;500 యూనిట్లు జిల్లాకు మంజూరు కాగా, అప్పట్లో రైతన్నలకు పంపిణీ చేశారు. ఎక్కువ యూనిట్లు మంజూరు కావడంతో సమస్యే రాలేదు.



స్ప్రింక్లర్లు అందుకున్న రైతులు (ఫైల్)

***మంజూరైన యూనిట్లు 162..***

వందలామంది రైతులు డీడీలు కట్టి ఎదురు చూస్తుంటే.. కేవలం 162 యూనిట్లు మాత్రమే జిల్లాకు మంజూరయ్యాయి. ఎక్కువ మంది రైతులుండడం వల్ల ఎలా పంపిణీ చేయాలో అధికారులకు అర్థం కావడం లేదు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి దరఖాస్తులు వచ్చాయి. వీటిలో చిన్నంబావి, వీపనగండ్ల, పాన్‌గల్ మండలాల నుంచి ఎక్కువ దరఖాస్తులు, డీడీలు తీసిన రైతులున్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సీనియార్టీని బట్టి యూనిట్లను పంపిణీ చేయాలని భావించినా ఏ మూలకు సరిపోయే పరిస్థితి లేదు. ప్రతి మండలానికి పది యూనిట్ల చొప్పున కూడా అందించే పరిస్థితి కనిపించడం లేదు. రోజురోజుకూ రైతులపై ఒత్తిడి పెరుగుతుంది. ఏండ్ల తరబడి డీడీలు కట్టి ఎదురుచూస్తున్నామని, ఇంకా ఎంతకాలం చూడాలంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు.

***నాలుగు నెలలుగా నాన్చుడే..***

ప్రస్తుతం రైతులు వ్యవసాయ సీజన్‌లో బిజీగా ఉన్నారు. ఇప్పటి వరకు వానకాల సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురిశాయి. ఇక.. ఇప్పటి నుంచి మోటర్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్‌లపైనే ఎక్కువగా ఆధారపడి రెండో పంట సాగుబడులు చేపట్టాలి. ఈ సీజన్ కోసమే రైతులు రెండేళ్ల నుంచి స్ప్రింక్లర్ కోసం డీడీలు కట్టుకున్నారు. ఎంతో ఆశతో ఎదురు చూసిన రైతుల ఆశలు ఆడియాశలవుతున్నాయి. జిల్లాకు 162 యూనిట్లను గత జూన్ నెలలో ప్రభుత్వం మంజూరు చేసింది. దాదాపు నాలుగు నెలలుగా ఈ యూనిట్లు కార్యాలయంలోనే మగ్గుతున్నాయి. కొద్దిమేర మంజూరైన యూనిట్లను పంపిణీ చేయలేక నాలుగు నెలలుగా అధికారులు నాన్చుతున్నారు. దరఖాస్తులు చేసిన రైతుల సంగతి అటుంచితే, కనీసం డీడీలు కట్టిన రైతులకైనా యూనిట్లను అందించలేని దుస్థితి ఉన్నది. ఇదిలా ఉంటే.. 400మంది రైతులు ఉద్యానశాఖలో డీడీలు ఇచ్చిన వారుంటే, అనధికారికంగా స్ప్రింకర్లు సరఫరా చేసే కంపెనీల ఏజెంట్ల దగ్గర కూడా వందలాది డీడీలు మగ్గుతున్నట్లు సమాచారం. ఇలా వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుంటే.. చాలా మంది రైతులు ఈ యూనిట్లకు ఎదురు చూస్తున్నట్లు అర్థమవుతుంది.

***మండలాల వారీగా డీడీ వివరాలు..***

పాన్‌గల్ మండలంలో 49, వీపనగండ్లలో 86, చిన్నంబావిలో 49, పెబ్బేరులో 15, శ్రీరంగాపురంలో 17, గోపాల్‌పేటలో 62, రేవల్లిలో 3, ఖిల్లాఘణపురంలో 9, వనపర్తిలో 24, పెద్దమందడిలో 17, మదనాపురంలో 2, అమరచింతలో 11, కొత్తకోటలో 55.. మొత్తం 400 డీడీలు కట్టారు.



నీట మునిగిన పంట పొలాలనుప రిశీలిస్తున్న శాస్త్రవేత్తలు( ఫైల్)

# పరిహారం.. పరిహాసం!

- సాయం కోసం రైతన్నల ఎదురుచూపు
- ప్రతిపాదనలకే పరిమితమైన నివేదికలు
- జోగుళాంబ గద్వాల జిల్లాలో 1,799 ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం
- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అధికారులు
- పరిహారం అందక కర్షకుల ఆందోళన
- రైతులకు వెన్నంటే నిలిచిన కేసీఆర్ ప్రభుత్వం

గద్వాల, సెప్టెంబర్ 27 : ప్రకృతి ప్రకోపంతో రైతన్న కుదేలయ్యాడు. నెల రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాల్లో పొలాల్లోకి నీరు చేరింది.. వేల ఎకరాల్లో పంటలు వర్షార్పణమయ్యాయి. ఈ క్రమంలో జోగుళాంబ గద్వాల జిల్లాలోని రైతులు పెద్దమొత్తంలో నష్టపోయారు. వానకాలం సీజన్‌లో సాగు చేసిన పత్తి, వరి, మిరప, కంది, పొగాకుతో పాటు ఇతర పంటలను కర్షకులు సాగు చేశారు. అయితే చాలా వరకు పంటలు పాడయ్యాయి. వీటన్నింటినీ క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించారు. నష్టం వివరాలను అంచనా వేశారు. నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపినా ఇంకా పరిహారం మాత్రం అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

***కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు చేయూత***

కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లు మట్టి బిడ్డ రైతుకు చేయూతనిచ్చింది. రైతును రాజుగా మార్చేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, సకాలంలో విత్తనాలు, ఎరువులు, పండిన పంటకు మద్దతు ధర.. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి.. కొత్త ప్రాజెక్టుల నిర్మాణంతో సాగునీరు పుష్కలమైంది. ఇలా రైతులకు ఎంతో చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం చేసిన పథకాలకు మంగళం పాడిందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో సాయం.. ప్రోత్సాహకం అందక కర్షకులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సైతం పాతర వేయడంతో అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. గత ప్రభుత్వ పథకాలు రావడం లేదు.. కొత్త సర్కారు అందించే పథకాలు వారికి చెంతకు చేరకపోవడంతో దయనీయంగా తయారైంది.

***ఆసాముల వద్ద వడ్డీకి..***

ప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో పంట చేతికొచ్చే సమయంలో వర్షార్పణమైంది. గద్వాల జిల్లాలో వానకాలం రైతులు వివిధ పంటలను సాగు చేశారు. గత, ప్రస్తుత నెలలో కురిసిన వర్షాల ధాటికి చేతికి వస్తుందనుకున్న పత్తి కాయలు చెట్టుపైనే నల్లబడ్డాయి. వరి నాట్లు వేయగా పొలాల్లోకి వర్షం నీరు చేరి నీటమునిగాయి. దీంతో పంటల సాగుకు పెట్టిన పెట్టుబడి నీటిపాలైంది. నాట్ల మొదలు.. మొదటి విడుత మందుల వరకు ఎకరా వరి సాగుకు మొత్తం రూ.15 వేలకుపైగా ఖర్చయ్యిందని రైతులు తెలిపారు. అయితే తిరిగి నాట్లు వేసుకోవడంతో మొదట పెట్టిన ఖర్చులో సగం పెట్టుబడితో మళ్లీ వేశారు. ఇక పత్తి పంటపై దెబ్బ పడింది. పత్తి కాయలు నల్లబడడంతో దిగుబడి అంతంత మాత్రమే వచ్చే అవకాశం ఉన్నది. వర్షాలకు దెబ్బతిన్న పంటలను రెండ్రోజులుగా పాలెం శాస్త్రవేత్తలు పరిశీలన చేస్తున్నారు. పంటలను ఎలా కాపాడుకోవాలో రైతులకు సూచనలు, సలహాలు అందిస్తున్నారు.

***ప్రతిపాదనలు సరే.. పరిహారం ఏది..?***

గద్వాల జిల్లాలో కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఏఏ పంటలు ఎంత స్థాయిలో దెబ్బతిన్నాయో..? నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. అధికారులు పరిశీలించి జిల్లాలో 1,799 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. అయితే, ఇప్పటివరకు నష్టానికి సంబంధించి రైతులకు పరిహారం అందలేదు. రుణమాఫీ గాక, రైతుభరోసా రాక.. పంటలను కాపాడుకునేందుకు ఆసాముల వద్ద అప్పులు చేసి పెట్టుబడులు పెట్టినట్లు రైతులు వాపోయారు. నష్టపరిహారం అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సాయం ఎప్పుడు అందుతుందోనంటూ కండ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. పత్తి 626, వరి 217, మిర్చి 260, కంది 583, పొగాకు 37, వేరుశనగ 32 ఎకరాల్లో నష్టపోగా.. మొత్తం 1,755 ఎకరాల్లో.. టమాట, వాము, సీడ్ పత్తి, బొప్పాయి, మొక్కజొన్న, ఉల్లి, కొర్ర, జొన్న, బెండ, ఆముదం, ఇతర పంటలు కలిపి 44 ఎకరాల్లో దెబ్బతిన్నాయని అధికారుల అంచనా.. నష్టం వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. ఇంకా పరిహారం అందాల్సి ఉన్నది.

## కందనూలులో డ్యూటీమీట్

- ఆకట్టుకున్నడా గ్స్ స్క్వాడ్ విన్యాసాలు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 27 : నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్‌గ్రౌండ్‌లో శుక్రవారం డ్యూటీ మీట్ నిర్వహించారు. డాగ్స్ స్క్వాడ్స్ విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. డీజీపీ ఆదేశాల మేరకు డ్యూటీమీట్-2024 నిర్వహించినట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒక ఫేక్ క్రైమ్ సీన్‌ను క్రియేట్ చేసి.. దానిపై ఎలాంటి అవగాహన ఉంది అనే అంశంపై సబ్ ఇన్‌స్పెక్టర్ నుంచి డీఎస్పీ వరకు ఇన్వెస్టిగేషన్ ప్రాసెస్ మీద పరీక్ష రాయించి, ఇంటర్వ్యూలు నిర్వహించారు. కంప్యూటర్ టెస్ట్, క్లూస్‌టీమ్, వివిధ టెస్టులను కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై వరకు ఏర్పాటుచేశారు. పరేడ్ గ్రౌండ్‌లో ఏఆర్ ఏఎస్పీ భరత్ సమక్షంలో డాగ్ స్క్వాడ్‌తో నిర్వహించిన డ్యూటీమీట్ ఆకట్టుకున్నది. ప్రతిభ కనబరిచిన వారు జిల్లా నుంచి జోనల్ లెవల్‌కు.. అక్కడి నుంచి స్టేట్ లెవల్‌కు.. అటు నుంచి నేషనల్ లెవల్‌కు వెళ్లి గోల్డ్‌మెడల్‌తో వస్తే ఇంక్రిమెంట్‌తోపాటు ప్రైజ్ మనీ కూడా ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు.



ప్రదర్శననుతి లకిస్తున్న ఎస్పీ రఘునాథ్



డాగ్‌స్క్వాడ్ విన్యాసం

## కృష్ణమ్మ పరవళ్లు..

గద్వాల, సెప్టెంబర్ 27 : జూరాల ప్రాజెక్టుకు వరద భారీగా నమోదవుతున్నది. ఎగువ నుంచి కృష్ణమ్మ పరవళ్లు తొక్కడంతో ప్రాజెక్టు జలకళను సంతరించుకున్నది. శుక్రవారం 1.33 లక్షల క్యూసెక్కుల వరద రాగా.. డ్యాం 15 గేట్లు తెరిచి దిగువకు 1,39,702 క్యూసెక్కులు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 8.790 టీఎంసీలు ఉన్నాయి. ఎడమ కాల్వకు 730, కుడి కాల్వకు 350, భీమా లిఫ్ట్-1కు 650, ఆర్డీఎస్‌కు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఐదు యూనిట్లలో విద్యుదుత్పత్తి కొనసాగుతుండగా.. 32,475 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. అవుట్‌ఫ్లో 1,39,702 క్యూసెక్కులుగా నమోదైంది.

***టీబీ డ్యాం, ఆర్డీఎస్‌కు వరద***

అయిజ, సెప్టెంబర్ 27 : కర్ణాటకలోని ఎగువన కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర డ్యాంకు వరద స్వల్పంగా పెరిగింది. ఇన్‌ఫ్లో 15,595, అవుట్‌ఫ్లో 15,228 క్యూసెక్కులుగా ఉన్నది. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 101.109 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో 6,658, అవుట్‌ఫ్లో 6,020 క్యూసెక్కులు ఉండగా.. ఆయకట్టుకు 638 క్యూసెక్కులు వదిలారు. ఆనకట్టలో 8.8 అడుగుల మేర నీటి మట్టం ఉన్నది. ఆల్మట్టి ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 47,777, అవుట్ ఫ్లో 60,000 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 129.72 టీఎంసీలకు గానూ, ప్రస్తుతం 125.34 టీఎంసీల నిల్వ ఉన్నది. నారాయణపుర ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 65 వేలు, అవుట్‌ఫ్లో 61,100 క్యూసెక్కులుగా ఉన్నది.

***శ్రీశైలంలో..***

శ్రీశైలం, సెప్టెంబర్ 27 : శ్రీశైలం జలాశయానికి వరద వస్తుండడంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతున్నది. శుక్రవారం ప్రాజెక్టుకు 1,26,939 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చినట్లు అధికారులు తెలిపారు. కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం నుంచి 4,471, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రం నుంచి 36,904 క్యూసెక్కులను దిగువకు వదిలారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 178 టీఎంసీల నిల్వ ఉన్నది.



రేవల్లి తాసీల్దార్ ఆఫీస్ వద్దరై తులతో కలిసి ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

## పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

- హామీలునె రవేర్చలేకసరా ్కరు కాలయాపన
- 'రైతు భరోసా'లే కపోవడంతోఅ న్నదాతలఇ క్కట్లు
- రేవల్లిలోబీఆ ర్ఎస్ఆ ధ్వర్యంలో రైతుల ధర్నా

గోపాల్‌పేట, సెప్టెంబర్ 27 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొర్రీలు లేకుండా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా అమలు చేయాలని రేవల్లి తాసీల్దార్ కార్యాలయం, యూనియన్ బ్యాంక్ ఎదుట శుక్రవారం బీఆర్‌ఎస్ నేతలు రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రఘురామారావు, మాజీ ఎంపీపీ సేనాపతి, జెడ్పీటీసీ భీమన్న మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలకు అమలు కాని హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. నేడు వాటిని నెరవేర్చలేక కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచినా పూర్తి స్థాయిలో రుణమాఫీ కాకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. వానకాలం ముగుస్తున్నా ఇప్పటివరకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని, పెట్టుబడి కోసం మళ్లీ షావుకారులను ఆశ్రయించే స్థితికి అన్నదాతలు చేరుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పనులు మంజూరు చేయకపోగా.. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పనులకు ఆటంకాలు కలిగిస్తున్నదని, తాము ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు చిల్లర చేష్టలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. అనంతరం తాసీల్దార్ లక్ష్మీదేవి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ నూర్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్‌యాదవ్, సునీల్ కుమార్, జగదీశ్, తిరుపతి, కురుమత్‌రెడ్డి, శ్రీశైలం, రాములు, శివరాంరెడ్డి, అబ్దుల్ మహమూద్, సురేందర్‌రెడ్డి, సురేశ్, శంకర్‌రెడ్డి, స్వామిరెడ్డి, రవిఆచారి, సుధాకర్ రెడ్డి, అబ్బాస్, నిరంజన్, కో ఆప్షన్ సభ్యుడు ఖాజా, రైతులు పాల్గొన్నారు.



టీటీదొడ్డిఎం పీహెచ్‌ఎస్ఎదుట ని రసనతె లుపుతున్నవిద్యా ర్థులు

## టీచర్లను నియమించాలి

- ఏడుతర గతులకుఇ ద్దరే ఉపాధ్యాయులు..
- టీటీదొడ్డి ఎంపీహెచ్‌ఎస్ ఎదుట విద్యార్థులనిర సన

అయిజ, సెప్టెంబర్ 27 : టీచర్లను నియమించి తమకు సరైన విద్యాబోధన అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. మండలంలోని టీటీదొడ్డి ఎంపీహెచ్‌ఎస్‌కు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ శుక్రవారం పాఠశాల ఎదుట విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని ఏడు తరగతులు.. 188 మంది విద్యార్థులకుగానూ ఆరుగురు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా.. కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారన్నారు. దీంతో తమ చదువు ఎలా కొనసాగాలని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌ఎం పాఠశాల విధులు, శిక్షణ తరగతులు, పనిపై బయటకు వెళ్తుండడంతో.. ఒక్క ఉపాధ్యాయుడే పాఠాలు బోధిస్తున్నారన్నారు. గతేడాది పాఠశాలలో 8వ తరగతి వరకు ఉండేదని, ఈ ఏడాది ఉపాధ్యాయులు లేకపోవడంతో టీసీ తీసుకొని సింధనూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో చేర్పించామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ టీచర్లను నియమించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. అదనపు ఉపాధ్యాయులను నియమించే వరకు నిరసన విరమించమని భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న ఎంఈవో రాములు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం తిమ్మారెడ్డి పాఠశాలకు చేరుకొని తల్లిదండ్రులు, విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించే వరకు ఒకరిని శనివారం నుంచి డిప్యూటేషన్‌పై పంపుతామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.



కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న కల్వకుర్తి డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు

## ఏడాదైనా డబుల్ ఇండ్లు ఇవ్వలే..

- లబ్ధిదారులనుగు ర్తించినా కేటాయింపులేవీ..?
- సీఎం సభలో ప్లకార్డులతో నిరసన తెలిపినా ఫలితం లేదు
- నాగర్‌కర్నూల్‌క లెక్టరేట్ ఎదుట ధర్నాలో లబ్ధిదారులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 27 : ఎంపిక చేసి ఏడాది కావస్తున్నా డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించలేదని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు (240 మంది మహిళలు) శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో నిర్మించిన 240 ఇండ్ల కోసం లబ్ధిదారులను లక్కీడిప్ ద్వారా ఎంపిక చేశారు. ఏడాది కావస్తున్నా నేటికీ ఇండ్లను కేటాయించకపోవడంలో అంతర్యమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్, వాటర్ పైపులైన్ వంటి చిన్న చిన్న పనులు కాలేదని సాకుగా చూపుతున్నారన్నారు. పలు రకాల కారణాలతో చూపి పేదలకు ఇండ్ల కేటాయింపులను ఆపేస్తున్న పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామన్నారు. ఇండ్లను కేటాయించకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయన్నారు. ఇటీవల కల్వకుర్తిలో నిర్వహించిన సీఎం సభలో ప్లకార్డులతో సమస్యలు వివరించినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎమ్మెల్యేలు, అధికారులను ఎన్ని సార్లు అడిగినా లాభం లేదన్నారు. గతంలో ఆందోళన చేస్తే.. దసరా వరకు కేటాయిస్తామన్నారని.. గడువులోగా ఇవ్వకపోతే తామే పనులు చేయించుకొని ఇండ్లను ఆక్రమించుకుంటామని హెచ్చరించారు. ధర్నా చేస్తున్న మహిళలకు సీపీఎం నాయకురాలు కందికొండ గీత మద్దతు తెలిపారు.

## అవార్డు అందుకున్న కలెక్టర్




కలెక్టర్‌కు అవార్డు అందజేస్తున్న మంత్రి జూపల్లి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 27 : యువ టూరిజం క్లబ్‌ల ద్వారా పర్యాటకం, సంస్కృతీ సంప్రదాయాలు, వారసత్వ సంపదపై జిల్లాలోని విద్యార్థులకు అవగాహన కల్పించిన నేపథ్యంలో కలెక్టర్ విజయేందిరబోయికి రాష్ట్రస్థాయి అవార్డు వరించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో టూరిజం జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, యువ టూరిజం క్లబ్ నోడల్ అధికారి, డీఈవో రవీందర్ పాల్గొన్నారు.